## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కోటాచలం

మోతె, ఫిబ్రవరి 11 : వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. మండలంలోని పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైతే ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయ, మనోహరి, పీఓ ఎంహెచ్ఎన్ పీఓ ఎన్డీఈపీ డాక్టర్ నాజియా, వైద్యాధికారి డాక్టర్ ధరావత్ రాజేశ్, మెడికల్ అధికారి వాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాల బంటి కుటుంబాన్ని పరామర్శిస్తున్న చైతన్య మహిళా సంఘం సభ్యులు

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులను శిక్షించాలి

- మాల బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- చైతన్య మహిళా సంఘం

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 11 : మాల బంటి(వడ్లకొండ కృష్ణ)ను కుల దురహంకారంతో హత్య చేసిన నిందితులను, సహకరించిన వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో-కన్వీనర్ శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల హత్యకు గురైన మాల బంటి కుటుంబాన్ని చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకొని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి మాట్లాడారు. బ్రాహ్మణీయ బావజాలం ముసుగులో జరుగుతున్న హత్యలను ప్రభుత్వం అరికట్టాలన్నారు. ప్రతి స్త్రీ తన జీవితంలో వివాహం విషయంలో సొంత నిర్ణయం తీసుకునే హక్కు ఉందని, అలాగే భార్గవి బంటిని పెళ్ల చేసుకొని జీవనం సాగిస్తున్న సమయంలో ఆమె భర్తను చంపే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. భార్గవి కుటుంబానికి నిందితుల నుంచి ప్రాణహాని ఉందని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించడంతో భార్గవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం హైదరాబాద్ కమిటీ కో-కన్వీనర్ సత్య, సభ్యులు సబిత, తిరుమ్మ, సావిత్రి, కిరణ్మయి, అరుణజ్యోతి, చింత పద్మ, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల మల్ల హస్సేన్, సుధాకర్‌రెడ్డి, అశోక్ ఉన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు

మందులు పంపిణీ చేస్తున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 11 : ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు పశు పోషకులకు సూచించారు. మైహోమ్ సిమెంట్ ఇండస్ట్రీస్, పశు సంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గోవిందరెడ్డి, పరిశ్రమ జీఎం నాగేశ్వర్‌రావు, ఏజీఎం శ్రీనివాస్, రత్నం, పశువైద్యులు, గోపాలమిత్ర పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు సహకరించాలి : డాక్టర్ సుధాకర్

మాట్లాడుతున్న వైద్యాధికారి సుధాకర్

మఠంపల్లి, ఫిబ్రవరి 11 : క్షయవ్యాధి నిర్మూలనకు సహకరించాలని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి సుధాకర్ కోరారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని పెదవీడు గ్రామంలో ఏర్పాటు చేసిన 100రోజుల నిశ్చయ్ సివిల్ క్యాంపు లో ఆయన హాజరై మాట్లాడారు. క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకుని మందులు వాడి ఇతరులకు సోకకుండా ఉండాలని సూచించారు. 2030 వరకు క్షయ వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. వైద్యశిబిరంలో 88మందికి తెమడ పరీక్షలు, ఎక్స్ రే చేసి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, సూపర్‌వైజర్ రవి, నాగేంద్రమ్మ, హుజూర్‌నగర్ టీబీ యూనిట్ సూపర్‌వైజర్ మమత, లక్ష్మి, సిబ్బంది రమేశ్, జిల్లా టీబీ యూనిట్ కోఆర్డినేటర్ ప్రసాద్, డీఈఓ మాధవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి : సీపీఐ



కోదాడ రూరల్ : మహాసభ పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 11 : ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఐ కోదాడ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. హామీలు నెరవేర్చాలని ఈనెల 20న హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని లాల్‌బంగ్లాలో మహాసభ కరపత్రాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, వి.నరసింహారావు, కె.శ్రీను, సత్యనారాయణరెడ్డి, పోకల మైసయ్య, విజయ్, వీరబాబు పాల్గొన్నారు.

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ డిమాండ్ చేశాడు. ఈ నెల 20వ తేదీన చలో హైదరాబాద్ కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకుడు పోలెబోయిన పెద్ద లింగయ్య, వడకాల బయన్న, మల్లేశ్, మధుకర్ పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

## కరాటేలో సూర్యాపేట విద్యార్థులకు గోల్డ్ మెడల్

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 11 : హైదరాబాద్ వరల్డ్ నాకాయామ చోటా ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబర్చి 6 గోల్డ్, 9సిల్వర్, 1 బ్రౌంజ్ మెడల్‌ను సాధించారు. విద్యార్థులను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ బి.లావణ్య సన్మానించి మాస్టర్ సంతోశ్, పీఈటీ వెంకన్నను అభినందించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సేఫ్ ఇంటర్‌నెట్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఫిబ్రవరి 11 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారం సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఆన్‌లైన్ భద్రత, డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి చేపడుతున్న కార్యక్రమమే సేఫ్ ఇంటర్‌నెట్ డే అన్నారు. ఆధార్, పాన్, బ్యాంకు వివరాలకు సంబంధించిన ఓటీపీ వివరాలను ఎవరైనా ఫోన్‌లో అడిగితే చెప్పొద్దని సూచించారు. డబ్బులు చెల్లించేటప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి చెల్లించాలని, ఆన్‌లైన్‌లో ఎవరితో కూడా వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దన్నారు. తెలియని వ్యక్తులు ఎవరైనా ఆన్‌లైన్ లింక్‌లు పంపితే వాటిని వెంటనే తొలగించాలన్నారు. ఆన్‌లైన్‌లో తక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ ఆదాయం వస్తుందనే ఆఫర్లను నమ్మొద్దని చెప్పారు. సైబర్ నేరాల వల్ల ఎవరికైనా సమస్య ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు, పద్మారావు, బాపూజీ, గఫార్, అర్షద్, లావణ్య, విజయ్ పాల్గొన్నారు.

**వివరాల నమోదులో తప్పులు ఉండొద్దు**

విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్‌కు సంబంధించి సీఆర్‌పీ, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డేటా ఎంట్రి ఆపరేటర్లకు మంగళవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. యూడీఐఎస్‌ఈ ప్లస్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాల మౌలిక సదుపాయాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా పాఠశాల నుంచి సేకరించి జిల్లా కార్యాలయానికి పంపాలని సూచించారు. అపార్ ఐడీ (ఆటోమెటిడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్టర్)కు సంబంధించి వివరాలను త్వరగా నమోదు చేయాలన్నారు. పీఐజీ ( ఫర్మామింగ్ గ్రేడింగ్ ఇండెక్స్)లో వెనుకంజలో ఉన్నందున పాఠశాల స్థాయిలో వివరాలు కచ్చితంగా సేకరించి యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులన్నింటి ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. రవాణా సమస్యతో ఇబ్బంది పడే విద్యార్థుల కోసం ప్రభుత్వం సౌకర్యం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ఈ మేరకు రవాణా సౌకర్యం లేని విద్యార్థులను గుర్తించి జాబితా పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్ పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ నూతన పార్టీ కార్యాలయ బోర్డు ఏర్పాటు

న్యూ డెమోక్రసీ కార్యాలయం ఏర్పాటు స్థలం వద్ద పార్టీ నాయకులు

ఆలేరు టౌన్, ఫిబ్రవరి 11 : ఆలేరులో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నూతన పార్టీ కార్యాలయం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నిర్మాణ స్థలంలో మంగళవారం కార్యాలయాన్ని సూచించే బోర్డును నాటారు. ఆలేరు రైల్వే గేటు సమీపంలోని పార్టీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుందని, అందుకే ఇక్కడ కార్యాలయ్యాన్ని నిర్మిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, ఇక్కిరి సహదేవ్, సోమయ్య, అడవయ్య, నాగరాజు, కట్టా సమరసింహారెడ్డి, మల్లయ్య, నర్సింహారెడ్డి, కొమురయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా

తిరుమలగిరి : ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీఓ లాజర్

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 11 : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రదర్శించారు. అభ్యంతరాలు ఉంటే తెలుపాలని సూపరిండెంట్ అబ్దుల్ సుభాని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, ఏపీఓ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రదర్శించారు. అభ్యంతరాలు తమకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ హరిసింగ్, సూపరిండెంట్ విజయనిర్మల, సీనియర్ అసిస్టెంట్ చంద్రకళ, సిబ్బంది పాల్గొన్నారు.

**జాబితాపై అభ్యంతరాలుంటే తెలుపాలి : ఎంపీడీఓ రమేశ్**

మునగాల : ఎంపీటీసీ, జడ్పటీసీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసి పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 13 వరకు తెలియజేయాలని ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాబితాను ఆయన విడుదల చేసి మాట్లాడారు.

కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఎండీ యాషీర్, కిరణ్‌కుమార్, కమల్ సుల్తానా, శైలజ, రమేశ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల వివరాలను అధికారులు కార్యాలయంలో ప్రదర్శించారు. మొత్తం మండల ఓటర్లు 17,787 కాగా 33 పోలింగ్ కేంద్రాలున్నాయని ఎంపీడీఓ లాజర్ పేర్కొన్నారు.

పెన్‌పహాడ్ : పోలింగ్ కేంద్రాల జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు ప్రదర్శించారు.

## కిరాయిలు చెల్లించడం లేదని లారీ ఓనర్ల ఆందోళన



ఓపీయూసీ కంపెనీ ఎదుట నిరసన తెలుపుతున్న లారీ ఓనర్లు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 11 : మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో రెడ్లకుంట రోడ్డులోని ఓపీయూసీ లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ ఎదుట కిరాయి సక్రమంగా చెల్లించడం లేదని లారీ ఓనర్లు మంగళవారం పురుగుమందు డబ్బాలతో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిగా ఇటుకలు తరలిస్తున్న కిరాయిని ఆరకొరగా చెల్లిస్తుండటంతో సుమారు రూ.14 లక్షలు బకాయిలున్నాయన్నారు. యాజమాన్యాన్ని నిలదీయడంతో వారు వేరే లారీల్లో ఇటుక రవాణా చేయిస్తున్నారని, దీంతో చేసేది లేక ధర్నాకు దిగినట్లు వారు తెలిపారు. యాజమాన్యం బుధవారం బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## సినీ స్వరాభిషేకం అభినందనీయం



ఎస్పీ బాలు, ఘంటసాల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న గాయకులు

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 11 : సంగీత ప్రియులకు మానసిక ఉల్లాసాన్ని అందించేందుకు సినీ స్వరాభిషేకం సుస్వరాల నీరాజనం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని సబ్ జైల్ జైలర్ సుధాకర్, విశ్రాంత ఉపాధ్యాయుడు ఎస్ఏ.హమీద్‌ఖాన్ అన్నారు. సినీ సంగీత ప్రముఖులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, నటులు ఏఎన్ఆర్, ఎన్టీఆర్ జయంతి, వర్ధంతులను పురస్కరించుకొని వారిని స్మరిస్తూ మంగళవారం స్థానిక బాలభవన్‌లో నిర్వహించిన సినీ స్వరాభిషేకం కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా వచ్చిన గాయకులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జూనియన్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, ప్రముఖ గాయకులు బుర్రి వికాస్, బాలకేంద్రం సూపరిండెంట్ బండి రాధాకృష్ణ, ఎన్‌పీ.రోజా, సత్యం పాల్గొన్నారు.

## గురువయ్యకు నివాళి

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 11 : దివంగత కామ్రేడ్ ధనియాకుల గురువయ్య 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, వీరబోయిన రవి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, ధనియాకుల వెంకటేశ్వర్లు, సత్యం, రమేశ్, నెమ్మాది పీరయ్య, నెమ్మాది లక్ష్మమ్మ, ధనియాకుల శ్రీను, బుచ్చిరాములు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

మోటకొండూర్, ఫిబ్రవరి 11: కుక్కల దాడిలో తొమ్మిది గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని అమ్మనబోలు గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తొట్టె మల్లయ్యకి సంబంధించిన గొర్రెలను రోజువారిలాగే కాసి, దొడ్డిలోకి సోమవారం రాత్రి వదిలాడు. రాత్రి సమయంలో వీధికుక్కలు ఒక్కసారిగా గొర్రెలమందపై దాడి చేశాయి. మంగళవారం ఉదయం మల్లయ్య మందకి వెళ్లి చూడగా తొమ్మిది గొర్రెలు మృతి చెందగా మరో ఏడు గొర్రెలకు గాయాలయ్యాయి . దీంతో సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. ఈ సందర్భంగా బాధిత మల్లయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.

## ఆర్టీసీ చార్జీలు తగ్గించకపోతే ఉద్యమం : బీఆర్ఎస్

నేరేడుచర్ల, ఫిబ్రవరి 11 : నేరేడుచర్ల-మిర్యాలగూడెం మధ్య 14 కిలోమీటర్ దూరానికి ఆర్టీసీ పల్లెవెలుగు బస్సుకు రూ.40 వసూలు చేయడం దారుణమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. నేరేడుచర్ల నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడకు రూ.40 టికెట్ వసూలు చేస్తున్న ఆర్టీసీ, 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిర్యాలగూడేనికి కూడా అంతే వసూలు చేయడమేంటని ప్రశ్నించారు. ఆర్టీసీ బాదుడు ఆపకపోతే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద రూ.10 చార్జి తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తల్లి మృతిపై అనుమానం ఉందని కుమారుడి ఫిర్యాదు

-మృతదేహానికి పంచనామా

మేళ్లచెర్వు/నేరేడుచర్ల, ఫిబ్రవరి 11 : మండల కేంద్రంలో నివాసముంటూ కోదాడ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేసే పెదబంగు కనకమ్మ జనవరి 21వ తేదీన గుండె పోటుతో మృతిచెందగా ఆమె స్వగ్రామం నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా తన తల్లి మృతిపై అనుమానం ఉందని మృతురాలి కుమారుడు సందీప్‌కుమార్ సోమవారం మేళ్లచెర్వు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం సోమవరం గ్రామానికి వెళ్లి మృతదేహానికి వైద్యబృందంతో పంచనామా నిర్వహించి విచారణ ప్రారంభించారు. స్థానిక తాసీల్దార్ జ్యోతి, కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, ఇన్‌చార్జి ఎస్ఐ అంతిరెడ్డి పంచనామాలో పాల్గొన్నారు.

## చెట్టుకు ఢీకొన్న ఆటో.. ఒకరు మృతి

ఆత్మకూర్.ఎస్, ఫిబ్రవరి 11 : మండల పరిధిలోని ఏనుబాముల శివారు సంతోషిమాత వనక్షేత్రం సమీపంలో మండళవారం ఆటో చెట్టుకు ఢీకొట్టి మృద్ధురాలు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. ఏనుబాముల గ్రామానికి చెందిన వర్రె మల్లమ్మ(70), గొర్రె పార్వతమ్మ తమ బంధువుల దశదినకర్మకు సూర్యాపేట మండలం ఆరెగూడేనికి వెళ్లి తిరుగు ప్రయాణంలో సూర్యాపేటలో నెమ్మికల్‌కు చెందిన మోరపాక వెంకన్న ఆటో ఎక్కారు. మరో రెండు నిమిషాల్లో ఏనుబాముల స్టేజీ వద్ద ఆటో దిగాల్సి ఉండగా సంతోషిమాత వనక్షేత్రం వద్దకు రాగానే ఆటో అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ఘటనలో మల్ల మ్మ అక్కడికక్కడే మృతి చెందగా పార్వతమ్మ, ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా దవాఖానాకు తరలించారు. ఎల్లమ్మ కుమారుడు రామన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన వెంకటరాంపురం గ్రామస్తులు

మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ సర్పంచ్ రామకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ ఈశ్వర్

గరిడేపల్లి, ఫిబ్రవరి 11 : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో మండలంలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వారు తెలిపారు. మన కార్యకర్తలను ఎవరైనా ఇబ్బంది పెడితే ఈసారి తానే స్వయంగా ఇన్‌చార్జి తీసుకుంటానని భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, ఉపసర్పంచ్ ఈశ్వర్, గ్రామశాఖ అధ్యక్షుడు వీరబాబు, నాగరాజు తదితరులున్నారు.

## సత్తెమ్మకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాళి

సత్తెమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

తుంగతుర్తి, ఫిబ్రవరి 11 : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన రేగటి శివకుమార్ తల్లి రేగటి సత్తెమ్మకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మంగళవారం నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, ఉప్పలయ్య, భాస్కర్, మహేందర్, వెంకన్న, ఎల్లయ్య ఉన్నారు.

## పెద్దగట్టు జాతర పనులను త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

జాతర పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

చివ్వెంల, ఫిబ్రవరి 11 : పెద్దగట్టు జాతర పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయం వద్ద జరుగుతున్న జాతర పనులను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. గుట్ట చుట్టూ జంగిల్ క్లియరెన్స్, బారీ కేడ్లు, లైటింగ్, బాత్‌రూముల రిపేర్, కోనేరు పేయింటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు, గుంతలు పూడ్చటం, ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ.167.30లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈఈ తిరుమలయ్య, రాజిరెడ్డి, గౌసుద్దీన్, ఎస్ఆర్ ప్రసాద్, మనోజ్ కుమార్, శివప్రసాద్ ఉన్నారు.

## అక్రమ మట్టి రవాణా అడ్డగింత

మట్టిరవాణా ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు

పాలకవీడు, ఫిబ్రవరి 11 : మండలంలోని మూసీఒడ్డు సింగారం గ్రామంలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా మైనింగ్ సిబ్బంది, మండల రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మూసీ ఒడ్డుసింగారం గ్రామ శివారులో డంపింగ్‌యార్డు పక్కన అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీలు జరిపినట్లు తెలిపారు. మట్టి రవాణాకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని, లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మైనింగ్ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ ఎల్. వెంకన్న, మండల రెవెన్యూ సిబ్బంది సుహాసిని, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రంగరాజన్‌పై దాడిని ఖండిస్తూ అర్చకుల దీక్ష



నిరసన దీక్ష చేస్తున్న ఆయా ఆలయాల అర్చకులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 11 : చిలుకూరు బాలా జీ దేవస్థాన ప్రధానార్చకుడు ఎం.వి. రంగరాజన్‌పై జరిగిన దాడిని ఖండి స్తూ తెలంగాణ అర్చక సమాఖ్య, దేవాలయాల ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వేంకటేశ్వరస్వామి దేవాలయం ఎదుట అర్చకులు నిరసన దీక్ష చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్రశర్మ మాట్లాడుతూ అర్చకులు, సనాతన ధర్మంపై జరుగుతున్న దాడిని యావత్ హిందూ సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో వైష్ణవ సంఘం జిల్లా నాయకులు దరూరి రామానుజాచార్యులు, రెంటాల సతీశ్‌శర్మ, బ్రాహ్మణ సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర్‌రావు, నాగవెల్లి ప్రభాకర్, గట్ల సోమయ్య, అర్చకులు భట్టారం వంశీకృష్ణ, శ్రీదరాచార్యులు, సంకర్షణచార్యులు, సాగరశర్మ, శ్రీనివాసాచార్యులు, తరంగిణి, పాల్గొన్నారు.

**రంగరాజన్‌పై దాడిని ఖండించిన పాస్టర్లు**

ఆత్మకూర్.ఎస్ : అర్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడిని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు డాక్టర్ జలగం జేమ్స్ మండల కేంద్రంలోని తాడంకి కిరణ్‌బాబు ఇమ్మానియేల్ ప్రార్థనా మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఖండించారు. బొక్క ఏలియారాజు, జాన్ ప్రకాశ్, వి.బోయాజ్, బానోతు సుధాకర్, బొప్పాని అన్వేశ్, మహేందర్ ఉన్నారు.

మఠంపల్లి : చిలుకూరు దేవాలయం ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడిని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకుడు పరాశరం అయ్యప్ప ఒక ప్రకటనలో ఖండించారు.

## జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాల్లో ‘రేస్’ విద్యార్థుల ప్రతిభ

కోదాడటౌన్, ఫిబ్రవరి 11 : జాతీయ స్థాయిలో ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశాల కోసం జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మంగళవారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో పట్టణంలోని రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. 100 పర్సంటైల్‌కు గాను చెందిన ఎస్. దీక్షిత 98.79, పి. సూర్యప్రకాశ్98.43, ఎస్.డి హుజఫా 98.34, టి. రోహిత్‌రెడ్డి 98.02 పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఎనిమిదేండ్ల నుంచి రేస్ అకాడమీ నుంచి ఐఐటీ, ఎన్ఐటీ కళాశాలల్లో చాలా మంది విద్యార్థులు సీట్లు పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులు, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీకి ఆర్థిక సాయం

గరిడేపల్లి, ఫిబ్రవరి 11 : మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ పిడమర్తి గురువయ్య కిడ్నీ వ్యాధితో బాధ పడుతుండగా ఖమ్మం ప్రసూన హాస్పిటల్ ఎండీ బాల భాస్కర్‌రెడ్డి చొరవతో మార్కెటింగ్ మేనేజర్ శివ ఆధ్వర్యంలో మంగళవారం గురువయ్యను పరామర్శించి రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ సంఘం మండలాధ్యక్షుడు మల్లికంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణచారి, కోశాధికారి పూర్ణాచారి, మచ్చ రమేశ్, వీరస్వామి, శ్రీనివాస్, భిక్షం, సైదాబాబు తదితరులున్నారు.